సాక్షి ఆదిలాబాద్

బుధవారం, 31, మే, 2023



ధూమపానం..పోయేను ప్రాణం

ప్రస్తుతం ధూమపానం ఓ ఫ్యాషన్‌గా మారిం ది. ఉన్నత విద్య అభ్యసిస్తున్న యువత పొగాకు మత్తుకు బానిసవుతోంది. 8లో▸

విధుల్లోకి తీసుకోవాలని విద్యావలంటీర్ల వినతి

ఆదిలాబాద్‌టౌన్‌: నూతన విద్యాసంవత్స రానికి గాను విద్యా వలంటీర్లను తిరిగి విధు ల్లోకి తీసుకోవాలని వీవీల సంఘం నాయ కులు కోరారు. ఈమేరకు డీఈవో ప్రణీతను మంగళవారం ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం ప్రతి నిధులు రాంకిషన్‌, నర్సింగ్‌, బాలకిషన్‌, దేవచంద్‌ తదితరులున్నారు.

వాతావరణం

గరిష్టం/కనిష్టం 42.0/28.0

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుం ది. మధ్యాహ్నం ఎండ తీవ్రత కొనసాగ నుంది. ఉక్కపోత ప్రభావం కనిపిస్తుంది.

న్యూస్‌రీల్‌

సత్వర పరిష్కార వేదిక లోక్‌అదాలత్‌



మాట్లాడుతున్న న్యాయమూర్తి శివరాంప్రసాద్‌

ఆదిలాబాద్‌: జాతీయ లోక్‌ అదాలత్‌లు పెండిం గ్‌ కేసుల సత్వర పరిష్కార వేదికలని జిల్లా రెం డో అదనపు న్యాయమూర్తి డాక్టర్‌ పి.శివరాం ప్రసాద్‌ అన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌పై జిల్లా కోర్టులో కార్మికశాఖ, ఆర్టీసీ, బ్యాంక్‌ అధి కారులు, ఇన్సూరెన్స్‌ ప్రతినిధులతో మంగళవా రం ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూ ర్తి మాట్లాడారు. వీలైనంత త్వరగా కేసుల పరి ష్కారానికి లోక్‌ అదాలత్‌ దోహదపడుతుంద న్నారు. జిల్లాలో నిరుపేదలైన కక్షిదారులకు అం డగా నిలిచేలా అధికారులు, న్యాయవాదులు పాటుపడాలని సూచించారు. కేసులను రాజీ దిశగా తీసుకువచ్చే విధంగా ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జూన్‌ 10న నిర్వహించనున్న జాతీయ లోక్‌ అదాలత్‌ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సమ న్వయంతో కృషి చేయాలని కోరారు. కార్యక్ర మంలో డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి క్షమా దేశ్‌ పాం డే, బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు నగేష్‌ తదిత రులు ఉన్నారు.

అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన ట్రెయినీ కలెక్టర్‌



వివరాలు తెలుసుకుంటున్న ట్రెయినీ కలెక్టర్‌ శ్రీజ

తాంసి: భీంపూర్‌ మండలంలోని తాంసి(కె), గొల్లఘాట్‌తో పాటు అర్లి(టి) అటవీ ప్రాం తాన్ని ట్రెయినీ కలెక్టర్‌ శ్రీజ మంగళవారం సం దర్శించారు. అటవీ జంతువుల సంరక్షణ, మొక్కల పెంపకం కోసం చేపడుతున్న చర్య లను అటవీ అధికారులు ఆమెకు వివరించారు. అనంతరం తాంసి(కె), గొల్లఘాట్‌ శివారులో గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చిన పులులు సం చరించిన ప్రదేశాలను పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్లి(టి) శివారులో అటవి జంతువుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటి కుంటలను పరిశీలించారు. వారి వెంట అటవీశాఖ సెక్షన్‌ అధికారులు అహ్మద్‌ఖాన్‌, గులాబ్‌సింగ్‌, బీట్‌ అధికారులు కేశవ్‌, సాయికుమార్‌ ఉన్నారు.

పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు



భుక్తాపూర్‌లో డ్రెయినేజీ పరిశీలిస్తున్న ప్రేమేందర్‌

కైలాస్‌నగర్‌: రానున్న వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నట్లు ఆదిలాబాద్‌ మున్సిపల్‌ చైర్మన్‌ జోగు ప్రేమేందర్‌ అన్నారు. మంగళవారం పట్టణం లోని ద్వారకానగర్‌, భుక్తాపూర్‌, పంజాబ్‌ చౌక్‌, మహాలక్ష్మీవాడ, తాటిగూడ, పిట్టలవాడ తది తర కాలనీల్లో ఆయన పర్యటించారు. స్థానికం గా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనుల ను పరిశీలించారు. మురుగుకాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచన లు చేశారు. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తను వే ర్వేరుగా నిలువ చేసి తమ వద్దకు వచ్చే మున్సి పల్‌ వాహనాల్లోనే వేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేందర్‌, కౌన్సిలర్‌ బండారి సతీష్‌ తదితరు లు పాల్గొన్నారు.

'ఈజీఎస్‌' బిల్లులు రూ.21.27 కోట్లు విడుదల

కైలాస్‌నగర్‌: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2022–23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన సీసీ రోడ్లు, వైకుంఠ ధామాలు, మన ఊరు–మన బడి పనులకు సం బంధించి రూ.21.27 కోట్ల బిల్లులను మంగళ వారం విడుదల చేసినట్లు పంచాయతీ రాజ్‌ ఈఈ మహావీర్‌ ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మార్చి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లుల న్నింటినీ క్లియర్‌ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా లోని సర్పంచ్‌లు, ఆయా పనులు చేసిన కాం ట్రాక్టర్లు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



ప్రతిపాదనలు ఘనం.. ప్రగతి నామమాత్రం

ఇక్కడ కనిపిస్తున్నది ఇచ్చోడ మం డలం ముఖరా(బి)లో సీడీపీ నిధు లతో చేపట్టిన బీసీ కమ్యూనిటీ హాల్‌ నిర్మాణం. 2022 మే 13న స్థానిక ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఏడాది గడిచినా ఇంకా పిల్లర్ల దశ లోనే ఉండడం గమనార్హం.

- మంజూరు పనులపై దృష్టి సారించని ప్రజా ప్రతినిధులు
- ఆర్థిక సంవత్సరం ముగిసినా ఇంకా పెండింగ్‌లోనే..
- జిల్లాలో సీడీపీ, ఎంపీ ల్యాడ్స్‌ ప్రగతి తీరిది

కైలాస్‌నగర్‌: అసెంబ్లీ నియోజకవర్గాల్లో వివిధ అభి వృద్ధి పనులు చేపట్టేందు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నియోజకవర్గ అభివృద్ధి పథకం (సీడీపీ) కింద నిధులు విడుదల చేస్తుంది. అయితే ఈ నిధులు జిల్లాలో సకాలంలో ఖర్చు కావడం లేదని తెలుస్తోంది. ఈ పనులకు పెద్ద ఎత్తున ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారికంగా అనుమతులు పొందుతున్నా కొన్ని పూర్తిస్థాయిలో చేపట్టకపోగా, మరికొన్ని సకాలంలో పూర్తి కావడం లేదనే విమర్శలున్నాయి. అభివృద్ధి పనులకు నిధుల్లే వని చెప్పుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో.. ఉన్న నిధులకు సంబంధించిన పనులను ఎమ్మెల్యేలు పూర్తి చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమ వుతున్నాయి. 2022–23 ఆర్థిక సంవత్సరానికి సం బంధించి జిల్లాలోని రెండు నియోజకవర్గాలు, మరో రెండు నియోజకవర్గాల్లోని నాలుగు మండలాల పరిధిలో రూ.6.83కోట్ల వ్యయంతో 263 పనులకు అధికారిక అనుమతులు లభించగా ఇప్పటి వరకు రూ.1.42 కోట్లను మాత్రమే ఖర్చు చేసి కేవలం 61 పనులను మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 202 పను లు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ పనులు వివిధ దశ ల్లో కొనసాగుతున్నట్లుగా అధికారులు చెబుతు న్నారు. అలాగే ఆదిలాబాద్‌ నియోజకవర్గానికి ప్రత్యే కంగా మంజూరైన జనరల్‌, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఎస్డీ ఎఫ్‌, ఎంపీ ల్యాడ్స్‌ పనుల పరిస్థితి సైతం అలాగే కనిపిస్తోంది.

ఎంపీ ల్యాడ్స్‌ పనుల ప్రగతి ఇలా...

సీడీపీ మాత్రమే కాదు పార్లమెంట్‌ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రమిచ్చే ఎంపీ ల్యాడ్స్‌ కింద చేపట్టే పనులదీ సైతం ఇదే పరిస్థితి. రెండేళ్లకు గాను స్థానిక ఎంపీ పరిధిలో రూ.4.44 కోట్ల వ్యయంతో కూడిన 274 పనులకు అధికారిక అనుమతి లభించ గా రూ.2.10కోట్లతో కూడిన 125 పనులు పూర్త య్యాయి. మిగతావి చేపట్టాల్సి ఉంది.

ప్రజలకు అవసరమైన పనుల కోసం

అసెంబ్లీ, పార్లమెంట్‌ నియోజకవర్గాల పరిధిలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేం దుకు ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేస్తుంది. వీటి ద్వారా ఎంపీ, ఎమ్మెల్యేలు సీసీ రోడ్లు, డ్రెయి నేజీలు, కమ్యూనిటీ భవనాలు వంటి అన్ని రకాల సివిల్‌ వర్క్స్‌ మంజూరు చేయవచ్చు. దీంతో గ్రామ, పట్టణాల అభివృద్ధికి తమ వంతు చేయూతనందించడంతో పాటు ప్రజా సమస్యలను దూరం చేసే అవకాశం ఉంటుంది.

పనుల వివరాలు పంపితే బిల్లులు మంజూరు

సీడీపీ, ఎంపీ ల్యాడ్స్‌ కింద చేపట్టే పను లను ఇంజినీరింగ్‌ ఎగ్జిక్యూటివ్‌ ఏజెన్సీ లు పర్యవేక్షిస్తాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీ, ఎంపీ మంజూరు చేసిన పనులు పూర్తయినట్‌లైతే సంబంధిత ఏజెన్సీలు ఎంబీలు రికార్డు చేసి కార్యాలయానికి పంపిస్తారు. వాటి ఆధారంగా బిల్లులు మంజూరు చేస్తాం. పనులను పర్యవే క్షించి పూర్తి చేయాల్సిన బాధ్యత మా త్రం సంబంధిత ఇంజినీరింగ్‌ అధి కారులపైనే ఉంటుంది.

– వెంకటరమణ, సీపీవో, ఆదిలాబాద్‌

జిల్లాలో సీడీపీ కింద 2022–23 సంవత్సరానికి గాను నియోజకవర్గాల వారీగా మంజూరైన, పూర్తయిన పనుల వివరాలు..

నియోజకవర్గం	అనుమతి పొందిన పనులు	పూర్తయిన పనులు	పెండింగ్‌
ఆదిలాబాద్‌	50	24	26
బోథ్‌	126	12	60
ఖానాపూర్‌	21	03	18
ఆసిఫాబాద్‌	29	12	17

ఎంపీ నిధుల కింద ఆదిలాబాద్‌ పార్లమెంట్‌ నియోజవర్గ పరిధిలో మంజూరైన పనుల వివరాలు..

సంవత్సరం	అనుమతి పొందిన పనులు	పూర్తయిన పనులు	పెండింగ్‌
2021–22	149	10	39
2022–23	125	15	110

ఎమ్మెల్సీ నిధుల కింద జిల్లాకు మంజూరైన పనుల వివరాలు..

అనుమతి..	పూర్తయినవి	పెండింగ్‌
37	10	27

ఇదీ పరిస్థితి

- ఆదిలాబాద్‌ నియోజకవర్గ పరిధిలో రూ.2.69 కోట్ల వ్యయంతో కూడిన 50 పనులకు పరిపా లన అనుమతి లభించగా ఇందులో రూ.1.19 కోట్ల వ్యయంతో కూడిన 24 పనులు పూర్త య్యాయి. 26 పనులు పెండింగ్‌లో ఉన్నాయి.
- బోథ్‌ నియోజకవర్గ పరిధిలో రూ.2.83 కోట్ల వ్యయంతో కూడిన 126 పనులకు అనుమతి లభించగా ఇప్పటి వరకు కేవలం రూ.21.43ల క్షలు మాత్రమే ఖర్చు చేసి 12 పనులు పూర్తి చేశారు. మిగతావి పెండింగ్‌లో ఉన్నాయి.
- ఖానాపూర్‌ నియోజకవర్గ పరిధిలో (జిల్లా పరి . ధిలో) రూ.51.25 లక్షల వ్యయంతో కూడిన 21 పనులకు అనుమతి పొందగా రూ.14.25 లక్షల తో కూడిన మూడు పనులను మాత్రమే పూర్తి చే శారు. ఇంకా 18 పనులు పెండింగ్‌లో ఉన్నాయి.
- ఆసిఫాబాద్‌ నియోజకవర్గ పరిధిలో (జిల్లా పరిధిలో) రూ.79.50 లక్షలతో కూడిన 29 పను లు ప్రతిపాదించగా అందులో ఇప్పటి వరకు రూ.24 లక్షలతో కూడిన 12 పనులు పూర్త య్యాయి. మరో 17 పనులు పెండింగ్‌లో ఉన్నాయి.
- ఉమ్మడి ఆదిలాబాద్‌ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మె ల్సీ దండే విఠల్‌ ఆదిలాబాద్‌ జిల్లాలో రూ.1.10కోట్ల వ్యయంతో కూడిన 37 పను లను ప్రతిపాదించగా ఇప్పటి వరకు రూ.27.96 లక్షలు ఖర్చు చేసి 10 పనులు పూర్తయ్యాయి. ఇంకా 27 పనులు పూర్తి చేయాల్సి ఉంది.

జనరల్‌ ఎస్డీఎఫ్‌ ..

జిల్లాలో ఆదిలాబాద్‌ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో 2018–19 సంవత్స రానికి గాను జనరల్‌, బీసీ, ఎస్టీ, ఎస్సీ ఎస్‌డీ ఎఫ్‌ కింద రూ.21 కోట్ల ప్రత్యేక నిధులు వచ్చాయి. వీటితో నియోజకవర్గ పరిధిలో 2072 పనులు చేపట్టేందుకు ప్రతిపాదించారు. అయితే ఇందులో ఇప్పటి వరకు రూ.13.49కోట్లు వెచ్చించి 1571 పనులు పూర్తి చేశారు. ఈ నిధులు మంజూరై ఐదేళ్లు గడు స్తున్నా ఇంకా 501 పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి వివిధ దశల్లో కొనసాగుతున్న ట్లుగా అధికారులు చెబుతున్నారు.

2018–19 సంవత్సరానికి గాను..

జనరల్‌ ఎస్‌డీఎఫ్‌	చేపట్టిన పనులు	పూర్తయిన పనులు	పెండింగ్‌
రూ.7.5కోట్లు	873	652	221
రూ.5.0కోట్లు	597	467	130
రూ.7.8కోట్లు	474	350	124
రూ.7.0కోట్లు	128	102	26

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌

ఆదిలాబాద్‌: రైతులకు న్యాయం చేయాల్సింది పోయి, కోట్ల విలువగల ఖనిజ సంపదను దోచిపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్‌ శంకర్‌ ఆరోపిం చారు. ఆదిలాబాద్‌ రూరల్‌ మండలం రేణుక సిమెం ట్‌ ఫ్యాక్టరీ భూముల్లో ట్రాక్టర్లతో దున్నుతామనే బీజేపీ పిలుపు నేపథ్యంలో పోలీసులు పాయల్‌ శంక ర్‌తో పాటు ఆ పార్టీ నాయకులను మంగళవారం హౌస్‌ అరెస్ట్‌ చేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసం వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం శంకర్‌ మాట్లాడుతూ, సిమెంట్‌ పరిశ్రమ ఏర్పాటు అయితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభ్య మవుతాయని భావించి తక్కువ ధరకే భూములు ఇచ్చిన రైతులు నేడు తమ ఆసరాను కోల్పోయార న్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్నా ఇప్పటికీ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తికాలేదన్నారు. ఈ విషయమై తమ భూములు తమకు ఇవ్వాలని నిరసన చేపడితే రైతు లతో పాటు బీజేపీ నాయకులపై పోలీసులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. జీవో నంబర్‌ 40తో రూ.వేల కోట్ల విలువైన ఖనిజ సంపా దన తక్కువ ధరకే కట్టబెడుతున్నారని విమర్శిం చారు. ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్నకు సైతం వాటా ఉందని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా రైతులకు న్యాయం జరిగేంత వరకు బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు.

'రైతుల ఉద్యమాన్ని నీరుగార్చే యత్నం..'

ఆదిలాబాద్‌: రేణుక సిమెంట్‌ ఫ్యాక్టరీ విషయంలో రైతుల ఉద్యమాన్ని కొందరు నాయకులు తమ స్వప్రయోజనాల కోసం నీరుగార్చే యత్నం చేస్తు న్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడారు. సిమెంట్‌ పరిశ్రమ ఏర్పాటు అయితే రైతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభ్యం అవుతాయని తాము క్షేత్రస్థాయిలో పోరాటాలు చేస్తుంటే కొందరు వారికి నష్టం జరిగే లా వ్యవహరిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జోగు రామన్న మంత్రిగా ఉన్న హయాంలో జీవో 40 ద్వారా ఫ్యాక్టరీ నిర్మాణం చేసి పట్టాకు ఒక ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇదే విషయమై రైతులకు న్యాయం చేయాలని తాము ఆందోళనలు చేపడుతుంటే కనీసం స్పందించడం లేదని విమర్శిం చారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



ట్రాక్టర్‌ నడుపుతున్న పాయల్‌ శంకర్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

క్షయ లక్షణాలు కనిపిస్తే సమాచారమివ్వాలి

కైలాస్‌నగర్‌: రిమ్స్‌ ఆసుపత్రికి వచ్చే రోగుల్లో క్షయ లక్షణాలు కనిపిస్తే తమకు సమాచారం అందిం చాలని జిల్లా క్షయ నియంత్రణ విభాగం అధికారి శ్రీకాంత్‌ అన్నారు. రిమ్స్‌ మెడికల్‌ కాలేజ్‌ కోర్‌ కమిటీ సమావేశం రిమ్స్‌ డైరెక్టర్‌ జైసింగ్‌ రాథోడ్‌ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగుల్లో క్షయ బాధితులు ఏ ఒక్కరూ తప్పిపోకుం డా వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సం బంధిత వార్డుల్లో చికిత్స పొందుతున్న వారికి మెరు గైన వైద్యమందించేలా చూడాలన్నారు. కార్యక్ర మంలో వైద్యులు సందీప్‌ జాదవ్‌, తానాజీ జాడే, రమేశ్‌పవార్‌, సాయికృష్ణ, సాయిప్రియ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు, వైద్యులు

పత్తాలేని 'పది వేలు'



ఇక్కడ కనిపిస్తున్న రైతు తూము సూర్యం. యాసంగిలో పదెక రాల్లో మొక్కజొన్న వేశాడు. దిగుబడి చేతికొచ్చే క్రమంలో కురిసిన అకాల వర్షం, వడగళ్లతో పంటంతా దెబ్బతింది. వ్యవసాయాధికారులు వచ్చి పంట నష్టం అంచనా వేసి వివరాలు నమోదు చేసుకు న్నారు. బాధిత రైతులకు ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటి వరకు అందించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు ఈయన. త్వరగా పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు. ఇత నొక్కడే కాదు.. జిల్లాలో వడగళ్లతో పంట నష్టపో యిన రైతులందరిదీ ఇదే పరిస్థితి.

- పంట నష్టపరిహారం విడుదలలో జాప్యం
- త్వరగా అందించాలని రైతుల వేడుకోలు



సర్వే చేస్తున్న అధికారులు (ఫైల్‌)

అకాల వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టం (అధికారుల సర్వే ప్రకారం) : 2143 ఎకరాలు

బోథ్‌: ఆరుగాలం శ్రమించి పండించిన పంటపై వర ణుడు కన్నెర్రజేశాడు. మండువేసవిలో కురిసన అకా ల వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. వడగళ్లతో చేతికొచ్చే దశలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. జిల్లా వ్యాప్తంగా జొన్న, మొక్కజొన్న పంటలపై ఎక్కువ ప్రభావం చూపింది. ప్రధానంగా తలమ డుగు, బోథ్‌, ఇచ్చోడ, నేరడిగొండ, తాంసి తదితర మండలాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. మొక్కజొన్న కంకులపై మొలకలు సైతం వచ్చాయి. ఈ క్రమంలో వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10 వేల చొప్పున నష్ట పరిహారం అం దిస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్‌ వరంగల్‌ లో పంటల పరిశీలన సందర్భంగా ప్రకటించారు. వెంటనే పంట నష్టం అంచనా వేసి నివేదించాలని వ్యవసాయ శాఖను ఆదేశించారు. ఈ క్రమంలో సం బంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పంటనష్టం అం చనా చేసి వివరాలు సేకరించారు. జిల్లాలో 2,143 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వానికి నివేదించారు. నెల కావస్తున్నా ఇంకా పరిహారం విడుదల కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి త్వరగా అందజే సేలా చూడాలని కోరుతున్నారు.

సర్వే చేసి వెళ్లారు..



వడగళ్ల వానకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వ్యవసాయాధికారులు వచ్చి నష్టం వివరాలు న మోదు చేసుకున్నారు. అ యితే ఇప్పటి వరకు నష్టపరిహారం జమ కాలేదు. ప్రభుత్వం వెంటనే స్పందిం చాలని కోరుతున్నాం. – కుమ్మరి రాజు, బోథ్‌

త్వరగా అందజేయాలి



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతు లకు ఎకరానికి రూ.10వేల చొప్పున ఇస్తా మని సీఎం కేసీఆర్‌ ప్రకటించారు. వ్యవ సాయాధికారులు సైతం సర్వే పూర్తి చేశారు. నెల కావస్తున్నా పరిహారం ఇంకా అందలేదు. బాధిత రైతులకు త్వరగా ఇస్తే వానాకాలం పెట్టుబడికి అక్కరకు వస్తాయి.

– సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వానికి నివేదించాం

జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై సర్వే నిర్వహించాం. 2,143 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు గుర్తించి ప్రభుత్వానికి నివే దించాం. ప్రభుత్వం పరిహారం విడు దల చేసిన వెంటనే రైతుల అకౌంట్లలో జమ అవుతుంది.

– పుల్లయ్య, జిల్లా వ్యవసాయాధికారి

దశాబ్ది ఉత్సవాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

కైలాస్‌నగర్‌: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్‌ అశోక్‌ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌ నుంచి మంగళవారం జూమ్‌ మీటింగ్‌ ద్వారా జిల్లా పౌర సంబంధాల అధికారులకు దశాబ్ది వేడుకలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్‌ మాట్లాడుతూ, జూన్‌ 2 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. కలెక్టర్ల సూచనల మేరకు గ్రామ, మండల, పట్టణ ప్రాం తాల్లోని ముఖ్య కూడళ్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖల వారీగా రోజువారీగా కార్యక్రమాల్లో కళాజాత ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ఇందులో ఇన్‌ చార్జి డీపీఆర్వో విష్ణువర్ధన్‌ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీజీబీని సందర్శించిన వరల్డ్ బ్యాంక్ బృందం



సీఎస్పీ సభ్యులతో బృందం సభ్యులు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌ను మంగళవారం న్యూయార్క్‌లోని వరల్డ్ బ్యాంక్ బృందం సభ్యులు నిర్మల వెదుల, గౌరవ్ బామ్మి, దీపాక్ అలోక్ సందర్శించారు. టీజీబీ పరిధిలో నిర్వహిస్తున్న కస్టమర్ సర్వీస్ పాయింట్ (సీఎస్పీ) యూనిట్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతంలో బ్యాంక్ లింకేజీ ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం, ఉపాధి కల్పనకు రుణాలు మంజూరు చేయడం, రికవరీ చేయడం, ఇన్సూరెన్స్ చేయించడంలో సీఎస్పీ పనితీరును పరిశీలించారు. జీఎం, ఐటీ విభాగం అధికారి మహేశ్, ఆర్ఎం వెంకటరమణారెడ్డి, బ్రాంచ్ మేనేజర్ జగదీశ్‌బాబు, ఫీల్డ్ ఆఫీసర్ వినీత్, సీఎస్పీ సభ్యురాళ్లు నవనీత, రేఖ, లక్ష్మి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీశ్రీ పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రెండు పశువులు మృతి



ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మృతిచెందిన ఎద్దు, ఆవు

తాంసి: భీంపూర్ మండలం గుబిడి గ్రామ శివారులోని పంటచేనులోగల ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంగళవారం విద్యుదాఘాతంతో రెండు పశువులు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన రైతు అంగ గోపాల్ పశువులు శివారులోని పంటచేలకు మేతకు వెళ్లాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేస్తున్నాయి. ఈ క్రమంలో పశువులకు ఎర్తింగ్ వైరు తగిలి విద్యుత్ సరఫరా కావడంతో ఘటనా స్థలంలో విద్యుదాఘాతంతో ఆవు, ఎద్దు మృతి చెందాయి. మృతిచెందిన పశువులను విద్యుత్‌శాఖ ఏఈ శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. సుమారు రూ.లక్ష మేర నష్టం జరిగినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

వృద్ధుడి అదృశ్యం



గంగారాం (ఫైల్)

భైంసారూరల్: దేగాం గ్రామానికి చెందిన పల్లెపు గంగారాం (70) అనే వృద్ధుడు అదృశ్యమైనట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... గంగారాం ఈనెల 28న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అప్పటినుంచి కుటుంబీకులు తెలిసిన వారి, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం అతడి భార్య వెంకూబాయి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

నేరడిగొండ: ఆర్టీసీ బస్సుకు పెనుప్రమాదం తప్పింది. మండల కేంద్రంలోని వడూర్ వెళ్లే రహదారి బస్టాప్ వద్ద మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు.. ఆర్టీసీ నిర్మల్ డిపో నుంచి బస్సు మహారాష్ట్రలోని కిన్వట్‌కు వెళ్తోంది. మండల కేంద్రంలోని వడూర్ బస్టాప్ వద్ద బస్సు ఆగగా కొందరు ప్రయాణికులు దిగారు. మిగతావారు బస్సులో ఎక్కుతుండగా ఎదురుగా ఉన్న దుకాణా యజమాని పొల్కం ప్రవీణ్ బస్సు కింద డీజిల్ పైపు నుంచి మంటలు రావడం గమనించాడు. వెంటనే బస్సు డ్రైవర్‌కు తెలిపాడు. డ్రైవర్ ప్రయాణికులను కిందికి దింపాడు. సమీప హోటళ్ల నుంచి నీటిని తీసుకొచ్చి మంటలు ఆర్పివేశారు. ఎలాంటి నష్టం లేకుండా ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం నిర్మల్ డిపో నుంచి మెకానిక్‌లు వచ్చి బస్సుకు మరమ్మతు చేశారు.

ధూమపానం.. పోయేను ప్రాణం!

నిర్మల్‌చైన్‌గేట్: ఆధునిక కాలంలో ధూమపానం ఓ ఫ్యాషన్‌గా మారింది. ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువత పొగాకు మత్తులో ఊగిసలాడుతున్నారు. ఆడ, మగ తేడా లేకుండా నేటి యువత మత్తుకు బానిసవుతున్నట్లు వైద్యశాఖ లెక్కలు చెబుతున్నాయి. పొగాకుతో పాటు మరికొన్ని మత్తుపదార్థాలు కలిపి ధూమపానం చేస్తూ నేటి యువత చేజేతుల అనారోగ్యం బారిన పడుతోంది. దీంతో ఊపిరితిత్తుల సమస్యలు, ఉబ్బసం, గ్యాస్ట్రిక్, క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 25 ఏళ్ల వయస్సుగల యువకులు ధూమపానంతో నోటి, గొంతు క్యాన్సర్‌తో ప్రాణాలు కోల్పోతున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. పొగాకు కారణంగా చాలామంది అనారోగ్యం బారిన పడుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. నేడు 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం' సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..



- నేడు పొగాకు వ్యతిరేక దినం

- సిగరెట్లకు బానిసవుతున్న మైనర్లు
- విచ్చలవిడిగా గుట్కాల విక్రయాలు
- ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని డబ్ల్యూహెచ్‌వో పిలుపు

ఊపిరితిత్తులపై ప్రభావం..

రెండేళ్లపాటు మృత్యు ఘంటికలు మోగిస్తూ ప్రపంచాన్ని కలవర పెట్టింది కరోనా. ఈ వైరస్‌కు బలై ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆక్సిజన్ అందక మరణించినవారే ఎక్కువ. ఊపిరితిత్తుల ఊపిరి తీస్తున్న అనేక కారకాల్లో పొగాకు ముఖ్యమైంది. పొగాకు హుక్కా, చుట్ట, బీడీ, సిగరెట్, ఖైనీ తదితర రూపాల్లో మార్కెట్‌లో అందరికీ చేరువలో లభ్యమయ్యే మత్తు పదార్థం. పొగ తాగడంతో నోటి దుర్వాసన, గొంతు వ్యాధులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, కఫం, దగ్గు, దమ్ము, ఆయాసం, గుండె కవాటాలు మూసుకుపోయి గుండెపోటు, రక్తపోటు, క్యాన్సర్ లాంటి రోగాలు వస్తాయి.

ప్రజలకు అవగాహన కల్పించాలని..

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో 1987 నుంచి ప్రతీ సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఈ సందర్భంగా పొగాకు అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నేడు పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా ఊపిరితిత్తుల ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది.

కాలక్రమంలో మార్పు..

నాలుగు దశాబ్దాల క్రితం పొగాకు ఎండబెట్టి శుభ్రపరిచి దానిని పాయలుగా విడదీసి ఎండిన ఆకుల్లో చుట్టి గ్రామీణ ప్రాంతాల్లో పురుషులు, అక్కడక్కడా మహిళలు పీలుస్తుండేవారు. కాలక్రమంలో పొగాకు చుట్టల స్థానంలోకి బీడీలు చేరాయి. ఆ తర్వాత ఫ్యాషన్ సిగిరెట్లు వచ్చాయి. వీటిలో ఫిల్టర్ సిగిరెట్లు అంటూ ఉన్నత వర్గాల కోసం ఖరీదైనవి కూడా అందుబాటులోకి వచ్చాయి. కాలక్రమంలో పొగాకు చుట్టలు కనుమరుగైపోతున్నాయి. ఇప్పుడు సిగరెట్ల రూపంలో నుంచి గుట్కాగా మారింది. పొగాకు అలవాటు పడిన వారి జేబులోకి గుట్కా చేరి చివరకు ఆ వ్యసనంలో ఉన్నవారి ప్రాణాలకు ముప్పు తెస్తోంది.

మితి మీరితే అంతే..

కార్పొరేట్ విద్యలో ఇంటర్ స్థాయిలోనే యువతీయువకులు ఒత్తిడి పేరుతో సిగరెట్లకు అలవాటు పడుతున్నారు. కాలక్రమంలో పొగాకు మోతాదు పెంచుతూ మత్తులో ఊగిసలాడుతున్నారు. గతంలో గుట్టుచప్పుడు కాకుండా పొగాకు ధూమపానం తీసుకునేవారు. కానీ.. నేడు పాన్‌షాపులు, మద్యం దుకాణాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, టీ స్టాల్లు, పబ్లిక్ ప్లేసులు అక్కడ.. ఇక్కడ.. అనే తేడా లేదు.. ప్రతీచోటు పొగరాయుళ్లకు అడ్డాలుగా మారింది.

నిషేధించినా జోరుగా విక్రయాలు

1980లో చుట్టల వాడకంతో.. నేడు గుట్కాలతో మనిషి ఆరోగ్యం మంట గలుస్తోంది. గుట్కా సిగరెట్ యువతకు ఫ్యాషన్‌గా మారింది. గ్రామీణ ప్రాంతాల బాలకార్మికులు కూడా విపరీతంగా గుట్కాలకు అలవాటు పడుతున్నారని వైద్యాశాఖ సర్వేలో తేలింది. దీంతోనే వేల సంఖ్యలో క్యాన్సర్ కేసులు నమోదు కావడంతో ప్రభుత్వం పొగాకు పదార్థాలు నిషేధించింది. కానీ.. గుట్టుచప్పుడు కాకుండా గుట్కా అమ్మకాలు ఇంకా జోరుగానే సాగుతున్నాయి. బజార్లలో బండి కొట్ల నుంచి కిరాణాదుకాణాల వరకూ చాక్లెట్ల కంటే తేలిగ్గా గుట్కాలు అందుబాటులో ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. కాగా, పొగాకు అలవాటు జీవన కాలాన్ని తగ్గిస్తుంది. ఒక సిగరెట్ తాగితే 11 నిమిషాల ఆయుష్షు తగ్గుతుంది. పొగ తాగే వారు ఇంట్లో ఉండడంతో కుటుంబ సభ్యులకు వ్యాధులు సోకే అవకాశం లేకపోలేదు. ప్రతీ 100 మందిలో 80 నుంచి 90 మందికి క్యాన్సర్ వచ్చే అవకాశాలున్నాయని వైద్యులు చెబుతున్నారు.

పొగాకుతో వచ్చే వ్యాధులు

- ఊపిరిత్తుల క్యాన్సర్
- దీర్ఘకాలిక శ్వాసకోస వ్యాధులు
- క్షయ
- గొంతు, నోటి క్యాన్సర్
- వ్యాధి నిరోధక శక్తి తగ్గుదల

మానేయడమే ఉత్తమ మార్గం



పొగాకు పీల్చే వారితో పాటు సమీపంలో ఉన్న వారిపై కూడా ప్రభావం పడుతుంది. పీల్చడం ప్రారంభంలో ఫ్యాషన్‌గా ఉంటుంది. ఆ తర్వాత ఊపిరితిత్తుల క్యాన్సర్, ఆస్తమా, గుండెజబ్బులు, మెదడు, కంటి శుక్లాల వ్యాధులు, నోరు, గొంతు ఇలా శరీరంలోని పలు అవయవాలు చెడిపోతాయి. పొగాకు పీల్చడం మానేయడమే క్యాన్సర్, అన్ని వ్యాధుల నివారణకు 50 శాతం ఉత్తమ వైద్యం. పొగ పీల్చడంతో నాలుగు వేల రకాల రసాయనాలు, 43 రకాల క్యాన్సర్ కారకాలు, 400 రకాల విషపదార్థాలు విడుదలవుతాయి. పొగాకు ఉత్పత్తుల వాడకం తగ్గిస్తే మంచిది.

– అశ్విర్‌రెడ్డి, నిర్మల్ జిల్లా ఆస్పత్రి వైద్యుడు

నిర్మల్‌జిల్లా.. సాహితీఖిల్లా

- రాష్ట్రమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- 'కౌమారామృత శతకం' ఆవిష్కరణ



కౌమారామృత పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఐకేరెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నిర్మల్‌ఖిల్లా: కవులు, కళాకారులకు నిర్మల్ జిల్లా సాహితీ ఖిల్లాగా పేరుగాంచిందని రాష్ట్రమంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని దివ్య గార్డెన్స్‌లో ప్రముఖకవి, రిటైర్డ్ ఎంపీడీవో చట్ల గజ్జరాం రచించిన 'కౌమారామృత శతకం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గోదావరి నది పరీవాహక ప్రాంతమైన నిర్మల్ జిల్లా కవులు, కళాకారులకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. కౌమారదశ (టీనేజ్)లో వచ్చే మార్పుల గురించి గజ్జరాం తన అనుభవాలను జోడించి పుస్తకం రాయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, రేఖానాయక్, జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వట్టిమల్ల నర్సయ్య గౌడ్, కవులు బొందిడి పురుషోత్తమరావు, డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, పత్తి శివప్రసాద్, అంబటి నారాయణ, తోడిశెట్టి పరమేశ్వర్, గుమ్ముల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

20మందికి జరిమానా.. ఇద్దరికి జైలు

నిర్మల్ టౌన్: మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందికి జరిమానా, ఇద్దరికి మూడురోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ నిర్మల్ న్యాయస్థానం తీర్పునిచ్చినట్లు పట్టణ ట్రాఫిక్ ఎస్సైలు రాజశేఖర్, దేవేందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ పలువురు పట్టుబడగా వారిని నిర్మల్ కోర్టులో హాజరు పరిచారు. 20మందికి రూ.21,900 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు.

రాయిని చెక్కి.. బొమ్మగా మలిచి..



కుంబోజీ భాస్కర్ చెక్కిన దేవతల విగ్రహాలు

- అద్భుత శిల్పాలు రూపొందిస్తున్న కుంబోజీ భాస్కర్



లక్ష్మణుడి విగ్రహాన్ని చెక్కుతున్న భాస్కర్

ఇచ్చోడ: రాళ్లను శిల్పాలుగా మలిచి బతుకు వెల్లదీస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు కుంబోజీ భాస్కర్. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం అడేగామ (కే) గ్రామానికి చెందిన భాస్కర్ తన తండ్రి రమణయ్య వద్ద వారసత్వంగా ఈ కళను నేర్చుకున్నాడు. ఇతడు ఇప్పటివరకు చెక్కిన వేలాది విగ్రహాలు ప్రస్తుతం నిత్యపూజలు, నీరాజనాలు అందుకుంటున్నాయి. భాస్కర్ రాళ్లకు జీవం పోస్తూ అందమైన కళాఖండాలను తీర్చిదిద్దడంలో దిట్ట. సిరిచెల్మ అటవీ ప్రాంతంలో లభించే బలపం, నల్లరాళ్లను విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్నాడు.

దేవతామూర్తుల విగ్రహాలు..

ఆంజనేయుడు, సీతారామలక్ష్మణుడు, శివపార్వతులు, నంది, శివలింగాలు, గ్రామదేవతలు, బ్రహ్మంగారు, అంబేద్కర్, కొమురం భీం, ఇందిరాగాంధీ, వినాయకుడు తదితర విగ్రహాల తయారీలో భాస్కర్ సిద్ధహస్తుడు. ఎలాంటి ఆర్డర్ ఇచ్చినా అచ్చుగుద్దినట్లు.. అవలీలగా విగ్రహం తయారు చేసి ఇవ్వగలడు.

వేల విగ్రహాల తయారీ..

భాస్కర్ రాయితో చెక్కిన విగ్రహాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోనూ కనిపిస్తాయి. ఆయా రాష్ట్రాల వారు విగ్రహాల తయారీకి భాస్కర్‌కు ఆర్డర్ ఇస్తారు. ఫొటోలో ఉన్నట్లుగా దేవతల విగ్రహాల తయారీలో భాస్కర్ సిద్ధహస్తుడు. మూడు ఫీట్ల నుంచి నాలుగు ఫీట్ల ఎత్తు కలిగిన విగ్రహాలను అద్భుతంగా తయారు చేస్తాడు. ఒక్కో విగ్రహం తయారీకి కనీసం నెల పడుతుంది. విగ్రహం మలిచే చివరి దశలో ఒక్కోసారి రాయి తగలి పగిలిపోతే అతడి శ్రమంతా వృథా అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

ఒక్కో విగ్రహానికి ఒక్కో ధర..

ఒక్కో విగ్రహానికి ఒక్కో ధర ఉంటుంది. మూడు అడుగుల ఆంజనేయుడి విగ్రహం రూ.10వేల నుంచి రూ.20వేల వరకు ఉంటుంది. నాలుగైదు విగ్రహాలు ఆర్డర్ ఇస్తే రూ.30నుంచి రూ.40 వేల వరకు అవుతుంది. ప్రస్తుతం విగ్రహాల తయారీకి వినియోగించే రాయి కూడా దొరకడం చాలాకష్టంగా మారిందని భాస్కర్ చెబుతున్నాడు. భూమిలోంచి తవ్వి తీసి దాదాపుగా 30కిలో మీటర్ల దూరం నుంచి రాయిని తీసుకురావడం కష్టంగా మారిందని వాపోతున్నాడు.

ప్రభుత్వం గుర్తింపునివ్వాలి

కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపునివ్వాలి. ఎంతో శ్రమపడి విగ్రహాలు తయారు చేస్తూ కళను బతికిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మాలాంటి పేద కళాకారులకు గుర్తింపునిచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలి.


– కుంబోజీ భాస్కర్, శిల్పకళాకారుడు

కుంచెపడితే అద్భుత చిత్రమే..

- చిత్రలేఖనంలో రాణిస్తున్న రమేశ్
- కలర్స్ లేకుండా జీవకళ ఉట్టిపడేలా బొమ్మలు వేయడం అయన ప్రత్యేకత



థర్మోకోల్‌తో తయారు చేసిన గాంధీ బొమ్మ



రమేశ్ గీసిన నూతన సచివాలయం చిత్రం



మంత్రి హరీశ్‌రావుకు తాను గీసిన చిత్రాన్ని అందజేస్తున్న రమేశ్ (ఫైల్)

కైలాస్‌నగర్: తను కుంచె పడితే చాలు.. చిత్రం చిరునవ్వు నవ్వుతుంది.. బొమ్మకి ప్రాణమొస్తుంది. మనసులోని భావాలను పేపర్‌పై అందంగా చూపించగలడు. కలర్స్‌తో పనిలేకుండా జీవకళ ఉట్టిపడే చిత్రాలను సాక్షాత్కరింపగలడు. అభిరుచి, ఆసక్తి ఉండాలే గానీ కళకు పేదరికం అడ్డుకాదని నిరూపిస్తున్నాడు ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్‌కే కాలనీకి చెందిన ద్యావంత్ రమేశ్. చిన్నతనం నుంచే చిత్రలేఖనంపై ఆసక్తి పెంచుకున్న అద్భుతమైన చిత్రాలను గీస్తూ ఔరా అనిపించుకుంటున్నాడు. ప్రతిభకు గుర్తింపుగా పలు అవార్డులూ అందుకున్నాడు. రాజకీయ నాయకులు, అధికారుల చేత శభాష్ అనిపించుకుంటున్నాడు.

పేదరికాన్ని అధిగమించి..

చిన్నతనం నుంచే పెయింటింగ్‌పై మక్కువ పెంచుకున్న రమేశ్ వివిధ వస్తువులతో కళాకృతుల తయారీపై దృష్టిసారించాడు. పెయింటింగ్‌లో ఎలాంటి శిక్షణ లేకుండానే కళాకృతులను తీర్చిదిద్దుతాడు. క్రమంగా అందులో నైపుణ్యాన్ని సాధించాడు. ఆయన కుంచె నుంచి జాలువారే అద్భుత చిత్రాలు అందరి మనసు దోచుకుంటున్నాయి. కుంచెతోనే కాదు కోడిగుడ్డుపై ప్రపంచ గ్లోబు, సబ్బు బిల్లలపై జాతీయ నాయకులు, ముగ్ధమనోహరమైన బొమ్మలు గీస్తుంటాడు. బియ్యపు గింజలపై పేర్లు, చిత్రాలు చెక్కడంలోనూ ఆయన దిట్ట. అంతే కాదు సుద్ద ముక్కలపై ఆయన గీసే చిత్రాలు చూసి తీరాల్సిందే. థర్మోకోల్‌తో జాతీయ నాయకులు, దేవుళ్లు, చారిత్రాత్మకమైన చిత్రాలను గీయడంలో అయనది అందెవేసిన చేయి. తాను గీసిన చిత్రాలకు పలు అవార్డులు, పలువురి ప్రశంసలు అందుకుంటున్నాడు. మనసులోని భావాలతో పాటు రాజకీయ నాయకులు, అధికారులు, క్రికెటర్లు, సినీ హీరోలు ఇలా ఎవరైనా సరే వారిని ఒకసారి చూశాడంటే చాలు అచ్చుగుద్దినట్లుగా వారి చిత్రాన్ని గీయడంలో ఆయన ఆరితేరాడు. ఇప్పటివరకు సుమారు 1,200కు పైగా చిత్రాలు గీశాడు. వాటితో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు కళాకారుడు రమేశ్ తెలిపాడు. ప్రభుత్వం తనకు ఆర్థికంగా చేయూతనందిస్తే ఈ కళలో మరింత రాణించి ఆసక్తి గల విద్యార్థులకు చిత్రలేఖనంలో ఉచితంగా శిక్షణ ఇస్తానని చెబుతున్నాడు.

అధికారులు, నాయకులకు అందజేత...

సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, ఇంద్రకరణ్‌రెడ్డి, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ కవిత, సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, కోనేరు కోనప్ప, రేఖానాయక్ చిత్రాలు గీసి వారికి అందజేశారు. అధికారులు బదిలీపై వెళ్లిన కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్, ప్రస్తుత కలెక్టర్ రాహుల్‌రాజ్‌తో పాటు జిల్లాకు అతిథులుగా వచ్చిన వివిధ సంస్థల చైర్మన్లకు వారి చిత్రాలను గీసి అందజేసిన ఆయన వారి చేత శభాష్ అంటూ ప్రశంసలు అందుకున్నాడు.

అల్లుడి పెళ్లికి తలంబ్రాలు తీసుకెళ్తూ అనంతలోకాలకు..

సోన్: మేనల్లుడి పెళ్లి తలంబ్రాలు తీసుకెళ్తూ 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన చింతకింది గంగాధర్ (44) మంగళవారం నిజామాబాద్ జిల్లా మెండోర మండలం సోన్‌పేట్ గ్రామంలోని తన మేనల్లుడి వివాహ కార్యక్రమానికి తలంబ్రాలు తీసుకెళ్తున్నాడు. మాదాపూర్ ఐబీ వద్ద గల భారత్ పెట్రోల్ పంపులో తన బైక్‌లో పెట్రోల్ పోయించుకుని వెళ్తుండగా హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గంగాధర్ తల, ఇతర శరీర భాగాలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న సోన్ ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని స్వల్పంగా గాయపడ్డ కారులోని ప్రయాణికులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య సుజాత, కూతురు శ్రీజ, కుమారుడు శ్రావణ్ ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై సంతోషం రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

దిలావర్‌పూర్: మండలంలోని న్యూలోలం గ్రామ సమీపంలో నిర్మల్-భైంసా రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుండంపల్లి గ్రామానికి చెందిన గైని గణేశ్ (18) దుర్మరణం చెందాడు. వివరాలు.. మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన గైని గణేశ్ మంగళవారం మధ్యాహ్నం ఇద్దరు మిత్రులతో కలిసి ద్విచక్ర వాహనంపై సెల్‌ఫోన్ రిపేర్ కోసం నిర్మల్ పట్టణానికి బయలుదేరాడు. న్యూలోలం గ్రామ సమీపంలో ముందు వెళ్తున్న దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన ఆటో ఇండికేటర్ వేయకుండా అకస్మాత్తుగా పెట్రోల్ బంక్ వైపు తిరగగా వీరి ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడుపుతున్న గణేశ్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై గంగాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి



పవన్ మృతదేహం

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44పై స్థానిక శర్మ దాబా వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన పవన్ (22) చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అందజేశారు. బైక్‌ను అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారకుడైన పవన్ స్నేహితుడు సతీశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఇంద్రాదేవికి ఘనంగా విత్తనపూజ



నైవేద్యం తయారు చేస్తున్న మహిళలు



ఇంద్రాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఇంద్రవెల్లి: ఆదివాసీల ఆరాధ్యదైవం మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయంలో ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలు ఘనంగా విత్తనపూజ నిర్వహించారు. మంగళవారం వడగామ్, డోంగర్‌గామ్ గ్రామాలతో పాటు ఉట్నూర్, నార్నూర్, ఆదిలాబాద్, గుడిహత్నూర్ మండలాల ఆదివాసీ గ్రామాల భక్తులు వచ్చారు. చిరుధాన్యాలతో నైవేద్యం తయారు చేసి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ మహరాజ్ చహకటి సూర్యరావ్ ఉన్నారు.